క్లుప్తంగా

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

గుర్రంపోడు : మండలంలోని మొసంగిలో మంగళవారం నుంచి ఏడో తేదీ వరకు శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్, దేవాలయ భక్తుడు గోలి లలితా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 4న తోరణోత్సవం అభిషేకం, యజ్ఞం హోమం, పూర్ణాహుతి ప్రభల ఊరేగింపు, భజన బృందం భజనలు, కోలాటాలు, ఐదో తేదీన స్వామి వారి కల్యాణం, ఎల్లమ్మ బోణాలు, బాలనాగమ్మ వీధి నాటకం జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 6 న ఎడ్ల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గురుకులాల్లో నాణ్యమైన విద్య

గుర్రంపోడు : మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని పిట్టలగూడెం ఆ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూఖ్ అన్నారు. సోమవారం ఆ కళాశాలలో విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లు, పేట్లు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణుగోపాల్, అతియా అంజుం, శ్రీలత, హెల్త్ సూపర్‌వైజర్ చిరుమర్తి శ్రీనయ్య, డిప్యూటీ వార్డెన్ షేక్ సయ్యద్ మియా, రాజు, మరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా కుల గణన

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే గందరగోళంగా ఉందని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కుటుంబ సమగ్ర సర్వే ప్రకారం బీసీల జనాభా 52శాతం ఉన్నదని పేర్కొని నేడు ఆ జనాభా 46.25 శాతం వరకు తగ్గిందని చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. సర్వేను సమగ్రంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని తడకమళ్లలో సోమవారం గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా మాలధారులు ఎర్ర శ్రీనివాస్, బొజ్జ సైదులు, పొన్నగోని నరసయ్యల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రధాన అర్చకులు భవాని శంకర్ శర్మ వేద మంత్రోత్సవాల మధ్య భూమి పూజలను నిర్వహించడంతో పాటు హోమాలు చేశారు. అనంతరం ప్రత్యేక స్థానికులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జలందర్‌రెడ్డి, చనగాని సైదులు, రమేష్, నారాయణరెడ్డి, అనంతుల నాగరాజు, గురుస్వాములు గిరి, రమేష్, శ్రవణ్, చిట్టి, భాస్కరాచారి, చందు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాంజలిపై అవగాహన సదస్సు

రామగిరి(నల్లగొండ): గిరిజన సంక్షేమ శాఖలో విద్యార్థుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యాంజలి 2.0 సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కేంద్రంలో గిరిజన హాస్టల్ వార్డెన్లతో సోమవారం అనంత ఈ సొల్యూషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాంజలి మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ విద్యాంజలి కార్యక్రమం ద్వారా వివిధ సబెక్టులు, ఇంగ్లిష్, యోగా, కంప్యూటర్, కరాటే ట్రైనర్ల ద్వారా నైపుణ్యాలు నేర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్‌కుమార్, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డీవీ నాయక్, సీఈఓ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ మధు కిరణ్, ఏఓ పార్థసారథి, వార్డెన్లు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నల్లగొండ టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.4600 కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు నర్సింగ్ శివకుమార్, పరమేష్‌యాదవ్, శంకర్, శ్రవణ్, మహేష్, పృథ్వీరాజ్, పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు ఎదురుచూపులు!

- తొమ్మిదేళ్లుగా ఎల్‌ఆర్‌ఎస్ లబ్ధిదారులకు తప్పని తిప్పలు
- తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఆందోళనలో చిరువ్యాపారులు


డిండి : క్రమబద్ధీకరణ పట్టాలివ్వాల్సిన చిరు వ్యాపార దుకాణాలు

డిండి : ప్రభుత్వ స్థలంలో దాదాపు 30ఏళ్ల నుంచి నివాసముంటున్న నిరుపేదలందరికీ 58, 59 జీఓ కింద క్రమబద్ధీకరణ పేరుతో పట్టాలిస్తామని 2014 డిసెంబర్ నెలలో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. దీంతో ప్రభుత్వాదేశాల మేరకు చిరువ్యా పారస్తులు నివసముంటున్న స్థలంలో ఎన్ని గజాలుంటుందో ప్రభుత్వ నిర్ణయించిన రేటుకు సరిపడా డబ్బులు డీడీలు తీయాలని సంబంధిత అధికారులు ప్రకటనలు చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే హైవే రోడ్డు మార్గ మధ్యలోనున్న డిండి మండల కేంద్రంలోని రోడ్డు కిరువైపుల ఉన్న ప్రభుత్వ స్థలంలోరేకుల దబ్బాలు వేసుకొని దాదాపు 80 మంది చిరువ్యాపారస్తులు 40 సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి క్రమబద్ధీకరణ ప్రకటన వెలువడగానే తాము నివాసముంటున్న ప్రభుత్వ స్థలానికి పట్టాల కొరకు స్థానిక తహసీల్దార్ పేరు మీద 80మంది రూ.16లక్షల డీడీలు తీసిన వాటితోపాటు దరఖాస్తు ఫారాన్ని సంబంధిత అధికారులకు అందజేశారు. కానీ దరఖాస్తు చేసుకొని 9ఏళ్లు దాటినా క్రమబద్ధీకరణ కోసం ఎదురు చూపులు తప్పడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

కారణం ఇదేనా..

దుందుబి నది పరివాహక ప్రాంతమైన డిండి మండల కేంద్రంలో1940–43 మధ్య నిజాం కాలంలో ప్రాజెక్టును నిర్మించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అవసరమైన దాదాపు 900 ఎకరాల భూమిని రైతుల నుంచి కొనుగోలు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానంతరం ఇందులోంచి కొంత భూమి గ్రామకంఠానికి మారగా మిగిలిన భూమి జిల్లా ఇరిగేషన్ శాఖా ఆధీనంలోకి వచ్చింది. కాగా డిండి గ్రామపంచాయతీకి సంబంధించిన గ్రామకంఠం భూమి, నీటిపారుదల శాఖా పరిధిలోనున్న భూమికి హద్దులు లేక పోవడంతో స్థానికంగా ఖాళీగా నున్న ప్రభుత్వ స్థలంలో గత 40ఏళ్ల నుంచి కొంతమంది చిరువ్యాపరస్తులు తమ జీవితానే కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ చిరు వ్యాపారస్తులందరూ ప్రభుత్వాదేశాల మేరకు క్రమ బద్ధీకరణ పట్టాల కోసం డీడీలు తీసారు. కానీ వారుంటున్న ప్రభుత్వ స్థలం ఇరిగేషన్ శాఖకు సంబంధించినదా, గ్రామకంఠం, రెవిన్యూ భూమినా అనే రికార్డులు లేక హద్దులు ఏర్పాటు చేయక పోవడంతోనే పట్టాలు ఇవ్వడం లేదని పలు వురు బహిరంగంగానే పేర్కొంటున్నారు.

పట్టాలు అందించాలి



పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో చిన్న చిన్న డబ్బాలను ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్న వారికి క్రమ బద్ధీకరణ పట్టాలు అందజేయాలి. సంబంధితాధికారులకు డీడీలు అప్పజెప్పి దాదాపు 9ఏళ్లు దాటినా ఇంత వరకు అందించడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి.

– ఏటి.కృష్ణ చిరువ్యాపారి డిండి

నా దృష్టికి రాలేదు



మండల కేంద్రంలోని హైవే రోడ్డు వెంటనున్న చిరు వ్యాపారస్తులు క్రమబద్ధీకరణ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న విషయం నా దృష్టికి రాలేదు. దరఖాస్తు దారుల ద్వారా విషయం తెలిస్తే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను.

– ఆంజనేయులు, తహసీల్దార్ డిండి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హాలియా : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని సాగర్ ఎడమ కాల్వ సమీపంలోని శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనోత్సవం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ, స్వామి వారి కల్యాణ కార్యక్రమం ఆద్యంతం భక్తి శ్రద్ధల నడుమ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలిగి సన్మార్గంలో పయనించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వీరిని శాలువాతో సత్కరించారు. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి నవధాన్యాలను భక్తులతో ధ్వజస్తంభ పునాదిలో వేయించారు. వందలాది మంది భక్తుల సహకారంతో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ ప్రక్రియ పూర్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, సాగర్‌రెడ్డి, చంద్రశేఖర్, గౌనీ రాజారమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, దిలీప్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్యాలు, ఆలయ ధర్మకర్త శంకర్, ఉపాధ్యక్షుడు శేఖర్‌రాజు, పల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి, చిన్న నారాయణ, సైదులు, శేఖర్ రాజు, శ్రీనివాస్, రాంరెడ్డి, ఉన్నారు.


స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

నూతన విద్యావిధానం రాజ్యాంగ విరుద్ధం


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవరకొండ : నూతన జాతీయ విద్యా విధానం(ఎన్‌ఈపీ) రాజ్యాంగ విరుద్ధమని ఏఐ ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు అన్నారు. ఈనెల 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాన్ని ఆయన సోమవారం దేవరకొండలో ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై ఈ సమావేశాల్లో చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని అయన పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం కనీసం 10శాతం, జీడీపీలో 6శాతం నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని ఎలా పరిరక్షిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురిగి వినయ్, శంషొద్దీన్, శివకుమార్, జ్యోతి, స్వాతి, దినేష్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలను ఇవ్వాలని వినతి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు

మిర్యాలగూడ : పెరిగిన వేతన బకాయిలను ప్రభుత్వం వెంటనే అందించాలని మున్సిపల్ కార్మికులు సోమవారం సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించగా ట్రాస్రా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం 2021లో కార్మికులకు వేతనం పెంచగా 2023 వరకు అందించలేదని పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించి కార్మికులకు సబ్బులు, దుస్తులు, టవల్స్, కొబ్బరి నూనెల, చెప్పులు, బూట్లు, గ్లౌజ్‌లు అందించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రామ్మూర్తి, సీహెచ్.వెంకన్న, నూకల జగదీశ్చంద్ర, సత్యనారాయణ, రమేష్, లక్ష్మీనారాయణ, మోహన్‌నాయక్, అబ్రహం, వెంకన్న, లింగయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

చందంపేట : మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీపతి రాథోడ్ రూ.65వేలను ఎమ్మార్పీఎస్ మండల నాయకులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు తనవంతుగా ఆర్థిక సాయం అందించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే డిండి మండలంలోని హజ్యాతండాలో తుల్జా భవాని దేవాలయ నిర్మాణానికి రూ.1.50లక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్, భాస్కర్, వెంకటయ్య, నగేష్, చంటి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టుకు నిధుల విడుదలపై హర్షం


సమావేశంలో యాదవ సంఘం నాయకులు

మిర్యాలగూడ : రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి పొందిన పెద్దగట్టు (దురాజ్‌పల్లి, గొల్లగట్టు) జాతరకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.5కోట్ల నిధులు విడుదల చేయడంపై యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు పగిడి రామలింగయ్యయాదవ్ మాట్లాడుతూ దురాజ్‌పల్లి జాతర ఈనెల 16న ప్రారంభమై 20న ముగుస్తుందని, అన్నివర్గాల వారు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నిధుల విడుదలకు కృషి చేసిన ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, చిమట శ్రీనివాస్‌యాదవ్, పొదిల వెంకన్న, భిక్షం యాదవ్, మహేష్‌యాదవ్, సురేష్‌యాదవ్, జంగా లక్ష్మణ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

‘లక్ష డప్పులు.. వేయి గొంతుకలు’ పోస్టర్ ఆవిష్కరణ


మిర్యాలగూడ టౌన్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


హాలియా : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హాలియా : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న చేపట్టే ‘లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల’ సభ పోస్టర్‌ను సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదీశ్ మాదిగ, మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సోమశేఖర్, మాజీ ఎంపీపీ కొండల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజయ్, చిన సైదులు, సైదులు, చిన్న శేఖర్, శంకర్, శ్రీనివాసు, సైదులు, రంజిత్, విజయ్, మధు, రాజు, రాజి, శ్రీరాములు, భూపతిరాజు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో చేపట్టిన ‘లక్ష డప్పులు.. వెయ్యి గొంతుక’ల పోస్టరును ఎమ్మార్పీఎస్ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ నేత దైద సత్యం, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు, నాయకులు సంద్ర నాగరాజు, మదుపు శ్రీను, మహంకాళి సురేష్, వద్దే రాజు, చింత మధు, దైద సురేష్, సాల్మన్, కిరణ్‌కుమార్, రామాంజి సైదులు, దైద శ్రీను, సూరయ్య, శ్రీకాంత్, గోపి, సైదులు, కొండలు, నగేష్, శ్రీను, శరత్, నగేష్, రాజ్‌కుమార్, వెంకట్, అజయ్, కిశోర్, సుధాకర్, కిరణ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు.. వేల గొంతుకల పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలేని యాదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మారపాక గిరి, ఉపాధ్యక్షుడు గాదెపాక కోటేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు బ్రహ్మం, నాయకులు దున్న ఈదయ్య, పోలేని విజయ్, మామిడి పెద్దులు, పోలె వెంకన్న, మామిడి వెంకటయ్య, పోలేని వెంకటేష్, గోసంగి బాబు, పాల్గొన్నారు.

ప్రాక్టికల్ డ్యూటీలు వేయాలని ధర్నా

నల్లగొండ: ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు ఇంటర్ ప్రాక్టికల్స్‌లో డ్యూటీలు వేయాలని కోరుతు సోమవారం నల్లగొండ ఇంటర్‌బోర్డు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఐఓ దస్రూనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లెక్చరర్లు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్చరర్ల మాదిరిగానే ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు ప్రాక్టికల్ డ్యూటీల్లో అవకాశం కల్పించాలని కోరారు.

సేవాసాద్ మహరాజ్ భోగ్ బండార్


భోగ్‌బండార్ నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

మిర్యాలగూడ : మండలంలోని సీత్యాతండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాసాద్ (బుడియా బాపు) మహరాజ్ భోగ్‌బండార్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పీఠాధిపతి ఆంగోతు భగవాన్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబునాయక్, యాదగిరినాయక్, బాలునాయక్, బాలాజీనాయక్, నరసింహ పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు


హాలియా : సరస్వతి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


మిర్యాలగూడ టౌన్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పురోహితులు

హాలియా : జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణం లోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో సరస్వతి అమ్మ వారికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంతి పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి అమ్మవారి వేడుకల్లో భాగంగా పాఠశాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. విద్యార్థులకు మంచి విద్యను ప్రసాదించాలని, ఉత్తమ ఫలితాలతో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని పాఠశాల యాజమాన్యం మొక్కుకున్నారు. అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాసులు, ప్రిన్స్‌పాల్ గోపినాయర్, పీఈటీ యడవెల్లి రాంబాబు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురం గుట్టపై గల శ్రీ సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారం 400 నుంచి 500 వరకు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సీఐ వీరాబాబు ఆధ్వర్యంలో నలుగురు ఎస్‌ఐలు లోకేష్, చల్లా వెంకటేశ్వర్లు, శేఖర్, వెంకటేశ్వర్లుతో పాటు 50 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 6వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సీడి రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, గిరిజన నేత ధీరావత్ స్కైలాబ్‌నాయక్, బసవయ్య, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, రత్నగిరిరావు, రామశాస్త్రీ, శివకోటేశ్వర్‌రావు, రమాకాంత్‌బాబు, చిన లింగయ్య, డాక్టర్ ప్రశాంత్, కుక్కడపు రామ్మూర్తి, శ్రీనివాస్, దుర్గాభవాని, శంకర్, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణమహోత్సవం


మిర్యాలగూడ : స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మండల పరిధిలోని అవంతీపురంలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అవంతీపురం గ్రామంలో కొలువైన సరస్వతీ దేవి ఆలయంలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితుల సమక్షంలో సామూహిక అక్షరభ్యాసాన్ని నిర్వహించారు. అనంతరం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్సీ పూజలు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవి-భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని మేడారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం తెల్లవారు జామున 4గంటలకు స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో 680 జంటలు పీటలపై కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాండ్లు, కట్న కానుకలను సమర్పించుకున్నారు. రాత్రి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యల్గూరి చెన్నారెడ్డి, ఆలయ ధర్మకర్త విఠల్, వైస్ చైర్మన్ సత్యం, అరుణాప్రభాకర్‌రెడ్డి, రాములు, హనుమారెడ్డి, జనార్దన్ రెడ్డి, జాన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.


పెద్దఅడిశర్లపల్లి : కల్యాణానికి హాజరైన భక్తులు

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్


వేములపల్లి : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టి బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని దామరచర్ల సీపీఎం మండల కార్యదిర్శ మాలోతు వినోద్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అదాని, అంబానీలకు మేలు చేసే విధంగా, బీజేపీ రాష్ట్ర ప్రాంత పాలిత బడ్జెట్‌గా ఉందన్నారు. బడ్జెట్‌లో పేదల సంక్షేమాన్ని, వ్యవసాయాన్ని, ఉపాధిహామీని, విద్యా, వైద్యాన్ని విస్మరించిందన్నారు. రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి నిధులు తీసుకు రావడంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, ఖాజా పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

వేములపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపిస్తూ సోమవారం మండల కేంద్రంలో సీపీఎం నాయకులు కేంద్ర బడ్జెట్ ప్రతులను దహంన చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని మాట్లాడుతూ తెలంగాణాలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా తెలంగాణా రాష్ట్రానికి నిధులు రాబట్టలేకపోయారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, వడ్డెగాని సైదులు, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పుట్టల సైదులు, మహేందర్‌రెడ్డి, వీరయ్య, వెంకటేశ్వర్లు, నారాయణ, వెంకన్న, లింగయ్య పాల్గొన్నారు.

చదువును నిర్లక్ష్యం చేయొద్దు


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య

త్రిపురారం : విద్యార్థులు చదువు ను నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యంతో చదువుకోవాలని, సమాజంలో ఉన్నతమైన చదువులతోనే సరైన గౌరవం లభిస్తుందని నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని బీసీ వసతి గృహన్ని తనిఖీ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎంఈఓ లావురి వెంకన్న నాయక్, ఏఎస్‌ఐ రమేష్, పాల్గొన్నారు.